విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 06, ఫిబ్రవరి 2024

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అవకాశవాది

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రుణ భారం తో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఊరట కలిగించే విధంగా నష్టాల బారిన పడిన ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణ మాఫీ కల్పించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో చివరి బడ్జెటును ప్రవేశ పెడుతున్న సందర్భంగా రైతు రుణమాఫీ అం శాన్ని చేర్చి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు పక్షపాతినంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల అవుతున్న రైతులకు సంబంధించిన ప్రణాళికలు ఏర్పాటు చేసి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నా డని దుమ్మెత్తి పోశారు. రైతులంతా అప్పుల ఊబిలో కూరుకుపోయి వ్యవసాయాన్ని సంక్షోభంలో నెట్టున్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అప్పుల స్థానంలో మూడవది, ఆత్మహత్యల స్థానం రెండవ దిగా ఉందన్నారు. ఇందుకు మూలం ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలుపండక, గిట్టుబాటు ధర లేక, వ్యవసాయం భారమై,అనేక మంది రైతులందరూ కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. గత నెల సంక్రాంతికే బాధిత రైతులకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ శివరాత్రి పండుగ దగ్గర పడుతున్నా ఊసేలేదన్నారు. సీఎం సానుకూలంగా స్పందించాలని లేనిపక్షంలో వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న 60 రోజుల్లో గద్దె దింపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి, జిల్లా కోశాధికారి బండి రామకృష్ణ, రాప్తాడు నియోజకవర్గం కార్య దర్శి వెంకట్రాముడు, జిల్లా ఆఫీస్ బేరర్ నీళ్లపాళ్ల రామకృష్ణ, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి ఎంరమేష్, నగేష్, ఎర్రిపోతున్న పాల్గొన్నారు

పిల్లల్లో నులి పురుగులు నిర్మూలించాలి.. కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ఫిబ్రవరి 9వ తేదీన నిర్వహించాలని, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం రోజులలో డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు ఫిబ్రవరి 16వ తేదీలో జరిగే మాప్ -అప్ రోజులో అల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్రను వేయాలన్నారు. పిల్లలు, కిషోర్ బాలల కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. జిల్లాలోని 1,194 ప్రాథమిక పాఠశాలలు, 194 ప్రభుత్వ యూపీ స్కూల్స్, 358 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 26 ప్రభుత్వ జూని యర్ కళాశాలల్లో, 2,302 అంగన్వాడి కేంద్రాల్లో, ప్రైవేట్ ప్రాథమిక, యుపి, ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ నర్సింగ్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లోని 5,64,324 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు.

అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జేసీ కేతన్ గార్గ్, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిప్యూటీ కలెక్టర్లు నీలమయ్య, రవీంద్ర, ఆనంద్ హాజరయ్యారు. 364 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

వైసీపీకి ఓటమి కళ్ల ముందే కనిపిస్తోంది : పరిటాల సునీత

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఎన్నికల వేళ రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీకి గట్టి షాక్ తగిలిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్, కనగానపల్లి మండలాలకు చెందిన పలువురు నాయకులు అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయతీ మల్లయ్య కాలనీకి చెందిన 25కుటుంబాల వైసీపీ కార్యకర్తలు, కనగానపల్లి మండలం వేపకుంటకు కొండపల్లి గ్రామానికి చెందిన పలు వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. పరిటాల సునీత మాట్లాడుతూ వైసీపీ నాయకుల వ్యవహార తీరుతో విసిగిపోయి తాము టీడీపీలో చేరామని, టీడీపీతోనే రాప్తాడు అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. వైసీపీకి కళ్ల ముందే ఓటమి కనిపిస్తోందన్నారు.

చింతచెట్ల నరికివేతపై ఆందోళన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న చింతచెట్లునె ఎలాంటి అనుమతులు లేకుండా వైదాధికారిణీ శ్రీలక్ష్మీ నరికివేసి అమ్మేయడంతో సోమవారం ఆస్పత్రిలో గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఉదయం 11 గంటలకు వైద్యాధికారిణీనికి కలిసేందుకు గ్రామానికి చెందిన పయ్యావుల సత్యన్న, నిరంజన్, మారుతి, కురుబ నాగరాజు, ఫోటో బసవరాజు, తదితరులు చింతచెట్లు నరికివేతపై వైద్యాధికారిణీ శ్రీలక్ష్మీని నీలదియగా.. అది నా ఇష్టం అడిగేందుకు మీకు హక్కులేదు బయటికి వెళ్లండి అని నిర్లక్ష్యం సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించి ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యాధికారిణీ ఛాంబర్ ముందే ఆందోళనకు దిగారు. అనుమతులు లేకుండా. చింతచెట్లు నరికి వేసి అమ్మేసింది. విధులకు సక్రమంగా రానీ డాక్టర్ శ్రీలక్ష్మీ మాకొద్దని నిరసన తెలిపారు. 4 గంటల వరకు ఆందోళన చేసినప్పటికి వైద్యుల్లో మార్పు రాలేదు. తమకు ఏమి సంబంధం లేని విధంగా ప్రవర్తించారు. ఈవిషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ రామాంజినేయులు, నేమకల్లు సర్పంచ్ పరమేశ్వర, వైఎస్సార్సీపీ నాయకులు జయరామ్ రెడ్డి వారికి మద్దతు నిలిచి వైద్యాధికారిణీ శ్రీలక్ష్మీ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. పోలీసులు ఆందోళనను విరవించేవిధంగా నచ్చచెప్పారు. తప్పైందని వైద్యాధికారిణీ శ్రీలక్ష్మీ అనడంతో ఆందోళన కారులు విరమించారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రైవేటు కళాశాలలకు కాసుల వర్షం..

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: ప్రైవేట్ ఇంటర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుండి ప్రాక్టికల్ పరీక్ష ప్రారంభం కావడంతో.. కళాశాలలకు కాసుల వర్షం కురిపిస్తుందని.. ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమణయ్య, కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ పేర్కొన్నారు. సోమవారం ఆర్ఐఓ కార్యాలయం ఆవరణంలో ధర్నా నిర్వహించి నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రాక్టికల్స్ లో మార్కులు వేయాలంటే వచ్చే అధ్యాపకులకు డబ్బులు ఇవ్వాలని అందుకే ఒక్కో విద్యార్థి 2000 రూ.. తప్పనిసరిగా చెల్లించాలని మార్గదర్శ కాలు జారీ చేసి వసూలు చేస్తూ ఉన్నారని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు పాలుమార్లు ప్రాక్టికల్స్ డబ్బు వసూలు పర్వం పై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వైఖరిని అనుసరిస్తూ ఉన్నారు. ప్రాక్టికల్స్ వసూలు విద్యార్థులను, తల్లిదండ్రులను మానసిక ఒత్తిడికి గురవుతూ అనంతపురం జిల్లాలో వర్షాలు లేక ఫీజులు చెల్లించడమే కష్టతరంగా ఉన్న తరుణంలో ప్రాక్టికల్స్ దోపిడి చేస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతరాయుడు, వంశీ, ఉమా మహేష్ ,మంజు, ఆనంద్ హరికృష్ణ, విశ్వా, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి శివ అధ్యక్షుడు భీమేష్, సోము పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులో సంబంధించిన 100 మార్కులను డీవైఈఓ పరీక్షలో పెట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: వృత్తి విద్య కోర్సులకు సంబంధించిన 100 మార్కులను డివైఈఓ పరీక్షలో పెట్టాలని కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ జేసీ కేతన్ గార్గ్‌కు వినతిపత్రం అందజేశారు. వృత్తి విద్య పోస్టులలో స్క్రీనింగ్ టెస్ట్‌లో సంబంధిత సబ్జెక్టులు గురించి 100 మార్కులు ఉండాలి మిగతా అంశాలపై 50 మార్కులు ఉండాలి కానీ డివైఈఓ నోటిఫికేషన్ లో స్క్రీనింగ్ టెస్ట్‌లో గ్రూప్ 1 గ్రూప్ 2 సిలబస్ పెట్టారు మొన్నటి రోజున ఎగ్జామ్ వ్రాసిన వెటర్నరీ ఉద్యోగులు సిలబస్ బాగానే నిర్వహించారు. డీవైఈఓ పోస్టులకు మాత్రం గ్రూపు సిలబస్ ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదు అన్నారు. దీనివల్ల నిరుద్యోగులు నష్టపోతారు కాబట్టి లాయర్ డాక్టర్ టీచర్ ఇంజనీర్ వెటర్నరీ ప్రభుత్వ సంబంధిత పరిపాలకుల నే వృత్తి విద్య కోర్సులో ఉన్నటువంటి అంశాలనే డివై ఈఓ పరీక్షలో కొనసాగించాలిఅని పేర్కొన్నారు. అలా కాదని గ్రూప్ సిలబస్ పెడితే దీనివల్ల ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక అల్లాడుతున్న నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తోందన్నారు. వెంటనే ఈ సిలబస్ మార్పు చేసి వృత్తి విద్య లో ఉన్నటువంటి అంశాలని సిలబస్ గా పెట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐ వై ఎఫ్ జిల్లా జాయింట్ కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోట్రెష్ శ్రీకాంత్, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి పరిహారమివ్వాలి

ఉరవకొండ పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలోని బుదగవి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామాంజనేయులు, దాసరి రాజు కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని కోరుతూ సోమవారం ఉరవకొండ పోలీస్ స్టేషన్ ముందు మృతుని కుటుంబ సభ్యులు బంధువులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి రాకపోకలకు అంతరాయం కలిగించారు. మేస్త్రి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న ఇద్దరు కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. మద్యం సేవించి కారును వేగంగా నడిపి ప్రాణాలు తీసిన కారు ఓనర్ నుంచి నష్టపరిహారాన్ని ఇప్పించాలని మృతుని బంధువులు పోలీస్ స్టేషన్ ని ముట్టడించారు. ఆందోళనకు సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు చెన్నారాయుడు సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. చెన్నరాయుడు మాట్లాడుతూ కనేకల్లు మండలం ఆదిగానపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి చెందిన కారును అతను వద్ద పనిచేస్తున్న అభిషేక్ శుక్ల ఆయుష్ శుక్ల అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి కారు నడపడం వల్ల ఇద్దరి ప్రాణాలుపోయాయని, ఆ కుటుంబాలని ఆదుకోవాలని సిఐ తిమ్మయ్యను కోరారు. అనంతరం సీఐ కారు ఓనర్‌తోను మృతుని కుటుంబ సభ్యులతో చర్చించారు. శుక్రవారం ఉరవకొండకి వచ్చి నష్ట పరిహారంకు సంబంధించిన అంశాలను మాట్లాడతామని కారు ఓనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

టీడీపీని ఆదరించి గెలిపించండి

తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి: టిడిపిని ఆదరించి జెసి అస్మిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. జెసి ప్రభాకర్ రెడ్డి చేపట్టిన యువ చైతన్య యాత్ర 5వ రోజు పెద్ద పేట, విన్నేపల్లి, కత్తిమానుపల్లి, రామన్న గుడిసెలు, ఓబులాపురం, ఉప్పలపాడు గ్రామాల మీదుగా కొనసాగింది. గ్రామంలోని ప్రజలు జెసి ప్రభాకర్ రెడ్డికి పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో సమస్యల పరిష్కారం టిడిపితోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.
కొనసాగుతున్న చేరికలు...జేసీ ప్రభాకర్ రెడ్డి, చవ్వగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు సమక్షంలో కత్తి మానుపల్లి గ్రామంలో 20 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో కి చేరారు.

టీడీపీకి కార్యకర్తలే బలం...

- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: టిడిపికి కార్యకర్తలే బలమని, పార్టీ పురోగతికి పాటుపడుతున్న ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 26వ డివిజన్లో టీడీపీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఇక 70 రోజుల్లో జరగనున్నాయని, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో టీడీపీ జెండాను ఎదురవేయాలని, నారా చంద్రబాబు నాయుడును సీఎంగా చేసుకుందామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేద్దామని, గత టిడిపి ప్రభుత్వంలో నగరాభివృద్ధికి కృషి చేశామని, నగరానికి మరో 30 సంవత్సరాల పాటు తాగునీటి సమస్య రాకుండా 11 రిజర్వాయర్ల నిర్మాణాన్ని రూ. 91 కోట్లతో పూర్తి చేశామన్నారు. పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో రూ.120 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించామన్నారు. 100 ఎకరాల్లో శిల్పారామాన్ని అభివృద్ధి చేశామన్నారు, దూరప్రాంతాల నుండి వెళ్లే వాహనాలను నగరంలో ప్రవేశించకుండా ప్రజల సౌకర్యార్థం చెరువు కట్ట రహదారి నిర్మించామన్నారు. , 13వేల రేషన్ కార్డులు, వేల ఇళ్ల పట్టాలు మంజూరు చేశామని, జేఎన్టీయూ రోడ్లో 6వేల టిడ్కో ఇల్లు 80 శాతం పూర్తి చేశామని, మరో రెండు నెలలు ఆగాలని, ప్రభుత్వం రాగానే రెండు నెలల్లోనే పూర్తి చేసి పేదలకు పంపిణీ చేస్తామన్నారు.

వాల్మీకి మహర్షి విగ్రహానికి విరాళం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: కాదలురు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు మండల వైకాపా మండల కన్వీనర్ ఎం. వన్నూరస్వామి రూ.10,116, కాదలురు ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్ రూ.10,116, కల్యం సర్పంచ్ నాగరాజు రూ.5,000లు విరాళంగా గ్రామ పెద్దలు తిప్పెస్వామి, గంగన్న, మారెన్నలకు చేతికి అందించారు.

చిలేపల్లిలో సీపీఐ కమిటీ ఎంపిక

విశాలాంధ్ర-శింగనమల: చీలేపల్లి గ్రామంలో సోమవారం సిపీఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి పేర్కొన్నారు గ్రామ శాఖలు పార్టీకి పట్టు కొమ్మల్లాంటివని ఈ శాఖల ద్వారా పార్టీ బలోపేతం అవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయుకులు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జీఎస్ఎస్ రెడ్డిని ఆయన కార్యాలయంలో సోమవారం మండల సీపీఐ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాస ఆధ్వర్యంలో ,పార్టీ మండల సహాయ కార్యదర్శి తిప్పయ్య, రైతు సంఘం నాయకులు గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, రైతు సంఘం కమిటీ సభ్యులు తుమ్మల చిన్నప్ప, సిపిఐ స్థానిక నాయకులు ఆదెప్ప,వెంకట్నారాయణ, తదితరులు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలియజేశారు.

వికలాంగులకు పెన్షన్ పెంచాలి

విశాలాంధ్ర-పామిడి: విశాల ఫెరర్ వికలాంగుల మండల సమాఖ్య ఆధ్వర్యంలో పామిడి ఎంపీడీవో కు డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. రూ.3 వేల పెన్షన్ తమ కుటుంబాల పోషణకు, ఇంటి అద్దెలకు, పిల్లల హాస్పటల్ ఖర్చులకు నిత్యవసర సరుకులకు ఇబ్బంది అవుతోందని, మాకు ఏమీ పని చేతకాదు దయచేసి 2016 చట్టం ప్రకారం రూ.6 వేలకు పెన్షన్ పెంచాలని కోరారు. కార్యక్రమంలో విశాల పెరర్ వికలాం గుల మండల సమాఖ్య అధ్యక్షుడు కేశవాచారి, నీలూరి సుధాకర్ రెడ్డి,వంకరాజ్ కాలువ నాగభూషణ, వడ్ల సర్వేశ్, మాతాకు శివన్న పాల్గొన్నారు.

బోరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-శెట్టూరు: మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో రైతులు బోరు ఎంచుకోవాలంటే రైతులు ఆందోళనకి గురవుతున్నారని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మహాదేవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డికి డిమాండ్‌తో కొన్ని వినతిపత్రం అందజేశాడు. జిల్లాలో కరువు కాటకాలకు నిలయంగా మారిందని, ఈ సంవత్సరం కూడా అతి తక్కువ వర్షపాతం నమోదయింది. ఈ క్రమంలో రైతుల అప్పులు చేసి బోర్లు వేసుకుంటున్నారు. గతంలో ఒకడగు 95 రూ. ఇప్పుడు 105 రూ. తీసుకుంటున్నారు. ఇది కూడా కేవలం కల్యాణదుర్గం ప్రాంతంలో కొందరు బోరు ఓనర్లు డీజిల్ ధరలు పెరగకపోయినా రైతుల దగ్గర నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు ఆవేదన చెందారు. అదనంగా డబ్బులు ఇవ్వని ఎడల బోరు వేయ కుండా పూర్తిగా పనులు ఆపేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి...

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ తాగునీటి సరఫరా కార్మికులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్లో ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 7 నెలల వేతనాలను పెంచి మంజూరు చేయాలని, పీఎఫ్ ను వెంటనే ఇవ్వాలని, ఈఎస్ఐ ప్రమాద బీమా కల్పించాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండల తహశీల్దారుగా రత్నా రాధిక సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలియ జేశారు. వైకాపా, టిడిపి, సిపిఐ, సిపిఎం నాయకులు స్వాగతం పలికారు.

శింగనమల తహసీల్దార్‌గా శోభన్ బాబు ..

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నూతన తహసిల్దార్ గా శోభన్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడున్న ఈశ్వరమ్మ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. వైయస్సార్ కడప జిల్లా రైల్వే కొండాపురం లో విధులు నిర్వహిస్తున్న శోభన్ బాబు శింగనమలకు బదిలీపై వచ్చారు. నా కర్తవ్యాన్ని నేను కచ్చితంగా నిర్వహిస్తానన్నారు.,

రాప్తాడు తహసీల్దారుగా టీ.సీతారాం

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు తహసీల్దారుగా టి.సీతారాం నియమితులయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా పుంగనూరు మండలం నుంచి రాప్తాడుకు బదిలీపై వచ్చారు.

రాప్తాడు సీఐగా డి.మునిస్వామి

విశాలాంధ్ర- రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు మండలం సీఐగా డి.మునిస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా చిత్తూరు నుంచి రాప్తాడు యుపిఎస్‌కు బదిలీపై వచ్చారు

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించే ఏపీ ఈసెట్ కన్వీనర్‌గా ఆచార్య పుఆర్ బాను మూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: రాయదుర్గం తహసీల్దార్‌గా వై.చిట్టిబాబు సోమవారం కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నియమావళిని అమలు చేస్తామన్నారు.

సుజలాన్ కంపెనీ ఇంజనీర్ల ఆందోళనకు సంఘీభావం..

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలం విసి ప్యావిలి గ్రామ సమీపంలో ఉన్న సుజాలాన్ పవన విద్యుత్ ప్రాజెక్టు సంస్థలో పని చేస్తున్న దాదాపు 35 మంది ఇంజనీర్లను కంపెనీ యాజమాన్యం గుజరాత్ రాష్ట్రానికి బదిలీ చేశారు. దీంతో నాలుగు రోజులుగా అక్రమ బదిలీలను ఆపాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. వీరికి దళిత గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మీనగా గోపాల్, చంద్ర శేఖర్, సోమశేఖర్ సోమవారం ఆందోళనలో పాల్గొని సంఘీభావం తెలిపారు. చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఇంజనీర్లను అక్రమంగా బదిలీ చేయడం అన్యాయమన్నారు. ఇదే ప్రాంతంలోనే ఖాళీగా ఉన్న స్టేషన్లలో ఉద్యోగాలివ్వాలన్నారు.

బాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా

విశాలాంధ్ర-ఉరవకొండ: చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా ఉంటుందని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం పెద్ద కౌకుంట్ల గ్రామంలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మూడవరోజు కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రజలకు ఇవ్వనున్న భరోసా కార్యక్రమాల గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాలుగున్నరేళ్ల వైసిపి అసమర్థపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా వెనుకబడిపోయిందన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి..

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, రైతు సంఘం నాయకులు వెంకట్ రాముడు యాదవ్ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించి ఉప తాసిల్దార్ ఆంజనేయ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. నిరుపేదలకు ప్రభుత్వం రెండు సెంట్లు స్థలం కేటాయించి, పక్కా గృహాలు కట్టించి వెంటనే ఆదుకోవాలన్నారు. సీపీఐ నాయకులు శ్రీరాములు, శ్రీనివాసులు యాదవ్ ఏఐటియుసి నాయకులు ఉమాగౌడ్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ నియామకాలు..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా క్షయ వ్యాధి నివారణ విభాగంలో కలెక్టరు, మేజిస్ట్రేట్ వారి ఆమోదముతో జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో కాంట్రాక్టు నియామకాలు పోస్టు, మెడికల్ ఆఫీసర్ 1, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము కోఆర్డినేటర్ -01, టిబిహెచ్ఐవి సూపెర్వైసర్ -01, డిస్ట్రిక్ట్ పీపీఎం కోఆర్డినేటర్-1 అకౌంటెంట్-01 పోస్టుల సెలక్షన్ జాబితా విడుదల చేయడం జరిగింది. ప్రభుత్వ వెబ్ సైట్‌లో 05.02.2024న ఉంచబడింది. గౌవట్. వెబ్సైట్ (డబ్ల్యూ.డబ్ల్యూ డబ్ల్యూ.అనంతపురం. ఏపీ.గోవ్ ఇన్). డబ్ల్యూడబ్ల్యూ. అనంతపురం. నిక్ఇన్)పై తెలిపిన లిస్ట ప్రకారం సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం 07వ తేదీన జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి కార్యాలయంలో హాజరుకావాలన్నారు.

తాగునీటి పథకంపై అంతులేని తాత్సారం...

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాయదుర్గం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి రక్షిత తాగు నీటిని అందించాలన్న సంకల్పం వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నేటికి నెరవేరలేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తంచేశారు. తన 50వారాల సేల్ఫీ ఛాలెంజిలో భాగంగా డీ.హిరెహల్ మండలం, ఓబులాపురం గ్రామంలో టిడిపి హయాంలో భూమిపూజ చేసిన ఇంటింటికీ కొళాయి పథకంపై సోమవారం ఆయన 43వ సేల్ఫీ వీడియోను విడుదల చేశారు. పల్లెల్లో ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీటిని అందించేందుకు రూ.191 కోట్లతో ఈ పథకాన్ని టిడిపి హయాంలో మొదలు పెట్టామన్నారు. అప్పట్లో పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ అనంతపురం జిల్లాలో ఎంపిక చేసిన నియోజకవర్గాలకు రూ. 1900 కోట్లు మంజూరు చేశారన్నారు. టిడిపి హయాంలో శంఖుస్థాపన చేసిన ఈ పథకం నాలుగున్నరేళ్లు గడుస్తున్నా వైసిపి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఓబులాపురం గ్రామంలో ఇప్పటికీ ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాల్లో బడుగు, బలహీన వర్గాల వారికి సురక్షిత మంచినీటిని అందించాలన్న శ్రద్ధ వైసిపి ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

దేశవ్యాప్త కార్మికుల సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని రహదారులు భవనాలు అత్యధిక గృహం నందు సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ అధ్యక్షతన పెనుకొండ నియోజకవర్గం సిపిఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం నందు ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని అన్ని వామపక్షాలతో కలిసి మరియు సిపిఐ అను బంధ సంస్థలతో కలిసి సమ్మె పోరాటానికి బంద్ నిర్వహిం చడానికి సంయుక్తంగా కలిసికట్టుగా సిపిఐ శ్రేణులను ఉద్దేశించి బంద్ కు సంబంధించి అజెండా వివరాలను తెలియజేశారు కార్మికులకు కనీస వేతనం 25,000 రూపా యలుగా నిర్ణయించాలని నాలుగు లేబర్ కోడ్స్ మరియు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని 2021లో విడుదల చేసిన 5 కనీస వేతనాల గెజిట్ చేసి అమలు చేయాలి కాంట్రాక్ట్ విధానము రద్దుచేసి ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలి ఉపాధి హామీ పథకాలు అన్నిటిని బలోపేతం చేసి ఈ స్కీమును పట్టణాలకు విస్తరించాలి పని దినాలు పెంచి రోజు కూలి రూ.600లు ఇవ్వాలి అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలి నూతన విద్యా విధానం 20 22 చట్టాన్ని రద్దు చేయాలి ఈ విధానంతో ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిపిఐ అనుబంధ సంస్థలతో కలిసి పని చేయాల్సిన అవసరం ఉన్నదని వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు . కార్యక్రమం లో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మల్లికార్జున వెంకటరాముడు నరసింహులు జాఫర్ వలి సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

నులి పురుగులను నిర్మూలిద్దాం...
- కలెక్టర్ అరుణ్ బాబు..

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఈనెల 9న జాతీయ నులిపురు గుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్ర మాలకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, డిఎం హెచ్ ఓ ఎస్వి కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక వైద్య సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. పిల్లల కడుపులోని నులిపురుగులను నివారిస్తే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడినవారం అవుతామన్నారు. తద్వారా పిల్లలు రేపటి పౌరులుగా ఎదుగుతారన్నారు. అందులో భాగంగానే ఈనెల 9న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాల సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించా లన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలోని 3,74,171 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను మింగించాలన్నారు. 1 నుంచి 2 సంవత్సరాల లోపు పిల్లలకు అర్ధమాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు 400 ఎంజి గల ఒక మాత్రను మధ్యాహ్నం భోజనం తరువాత ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగా లన్నారు. ఈనెల 9న మాత్రలు వేసు కొనని పిల్లలకు ఈనెల 16న వేయడం జరుగుతుందన్నారు. అనంతరం జాతీయ నులిపురుగుల గోడ పత్రికలను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో డిసిసిహెచ్ తిప్పేంద్ర నాయక్, తిప్పయ్య, డిపిఎం కుళ్లాయప్ప, డాక్టర్ నివేదిత తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు వినికిడి పరికరాలు పంపిణీ కలెక్టరేట్లో సోమవారం స్పందన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఇద్దరికీ వినికిడి పరికరాలు పంపిణీ చేశారు. 15000 విలువచేసే పరికరాలను లబ్ధిదారులకు కలెక్టర్ చేశారు. గాండ్లపెంటకు చెందిన భాస్కర్‌రెడ్డి, శ్రీదేవి లబ్ధిదారులుగా ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏఐటీయుసి కార్మిక సంఘం నాయకులు సోమవారం సర్వే డిప్యూటీ తహసీల్దారు జాకీర్ హుస్సేన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సరైన ఇల్లు లేవన్నారు. వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 11లో గల ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి చలపతి, భవన నిర్మాణ కార్మికులు తిరుపాల్ నాయక, రమణ, గంగరాజు, కదిరప్ప, గంగు లప్పా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్మవరంలో నీటి సరఫరా బంద్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో మంగళవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నీటి సరఫరాను బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తమ్మాపురం వాటర్ వర్క్స్ నుండి పిలిటేషన్ ప్లాంట్‌కు వచ్చే పైపులైన్ సుబ్బారావు పేట గ్రామం దగ్గర లీకేజీ కావడం వల్ల ఇబ్బంది ఏర్పడిందని, పైప్ లైన్ మరమ్మత్తులు వేగవంతంగా చేయాల్సి ఉన్నందున పట్టణంలో నీటి సరఫరా నిలిపివేశామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈఈ సత్యనారాయణ, ఏఈ హరీష్ పాల్గొన్నారు.

ఎంఈఓ- 2 జిల్లా కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సోమవారం ఎంఈఓ 2 ల సమావేశం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవిచంద్ర ఆధ్వర్యంలో ఈ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. జిల్లా నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా బి.ప్రసాద్-పుట్టపర్తి ఎంఈఓ 2, గౌరవ అధ్యక్షుడు కే.గోపాల్ గోరంట్ల ఎంఈఓ 2, కోశాధికారి బి.గోపాల్‌నాయక్ ధర్మవరం ఎంఈఓ 2,అసోసియేట్ అధ్యక్షుడు బి. శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శి సల్మాన్ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.జయచంద్ర, వి.సురేష్ బాబు, మహిళా ప్రతినిధులు వై.ప్రసన్న లక్ష్మి, కేటీ. శ్రీదేవి, సహకార దర్శిగా మోహన్ బాబు, రాష్ట్ర ప్రతినిధులు ఎం.సుధాకర్, బి. సుధాకర్‌నాయక్, వెంకటేష్, ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, జై. రమణ ఏజీఎస్. నాయుడు, శేషాచలం, కార్యవర్గ సభ్యులుగా బి. శ్రీనివాసులు, నరసింహమూర్తి, వెంకటరమణ నాయక్, జయ భాస్కర్, చెన్నకేశవకుమార్, ఓబుల్‌రెడ్డి, కుల్లాయప్పను సంఘం నాయకులు ఎంపిక చేశారు.

చేనేత బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం
ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబా లకు ప్రభుత్వం చేయూతగా ఉండి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆపన్న హస్తము అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేతల సమస్యలను, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాల యొక్క పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దృష్టికి తీసుకొని వెళ్లానని, పట్టణములో 15 మంది ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాలకు ఒక్కొక్క చేనేత కుటుంబానికి రూ .5,00,000 చొప్పున మంజూరైన పరిహారపు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. తురుత చేనేత ఇళ్ల వద్దకు వెళ్లి వారి యొక్క యోగ క్షేమాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. తదుపరి ప్రభుత్వం ద్వారా వచ్చిన పరిహారపు చెక్కులను వారికి పంపిణీ చేస్తూ అధైర్య పడవద్దని ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే ఇంటికి వచ్చి పరిహారపు చెక్కులు ఇవ్వడం పట్ల బాధితులు ఎంతో సంతోషిస్తూ ముఖ్యమంత్రి కు, మీకు (ఎమ్మెల్యేకు) రుణపడి ఉంటామని వారు ఉద్వేగంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పరిహారపు చెక్కులు అందుకున్న వారిలో శాంతినగర్కు చెందిన గుడిపాటి ఆనంద్, రాజేంద్రనగర్ చెందిన వీరాంజనేయులు, సత్యసాయి నగర్ కు చెందిన లేటు నారాయణస్వామి, కేతిరెడ్డి కాలనీకి చెందిన ఈశ్వరయ్య, వెంకటరాముడు ,శివానగర్కు చెందిన పుట్లూరు మురళి, శాంతినగర్కు చెందిన మాదన లక్ష్మి, రామ్ నగర్కు చెందిన చింతా జగదీష్, చంద్రబాబు నగరకు చెందిన లక్ష్మీకాంత్, సిద్దయ్య గుట్టకు చెందిన జింక హరీష్, శారదానగర్ కు చెందిన సాకే గంగాధర్, పార్థసారథి నగర్ కు చెందిన దామోదర్, రాంనగర్ కు చెందిన పూజారి రాములు, ఉన్నారని వారు తెలిపారు. అంతేకాకుండా బాధిత కుటుంబాల పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని వారికి తెలిపారు. చదువుకు సంబంధించి ఏ సాయం కావాలన్నా నేరుగా తన ఇంటి

వద్దకు రావాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు జింక కంబగిరి, కాచర్ల అంజి, చాంద్ భాషా, బాల్ రెడ్డి, కత్తే పెద్దన్న, బడన్నపల్లి కేశవరెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధితులకు సెల్ ఫోన్లు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర- పుట్టపర్తి: జిల్లా వ్యాప్తంగా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అందజేస్తున్నట్లు ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో రికవరీ చేసిన సెల్ ఫోన్‌లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదు చేస్తే సత్వరమే బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈరోజు రూ. 22, లక్షల విలువ చేసే 110 సెల్ ఫోన్లు అందజేస్తున్నామన్నారు. గతంలో 348 సెల్ ఫోన్లు రికవరీ చేశామని ఈరోజు 110 అందజేశామని,వీటన్నింటి విలువ సుమారు రూ. 70. లక్షలు ఉంటుందన్నారు. ఈరోజు అందజేసిన మొబైల్ ఫోన్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లినా వదలకుండా రికవరీ చేయించి బాధితులకు అందజేస్తామన్నారు. అపరిచిత వ్యక్తులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయరాదన్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండదలని చెప్పారు.

భక్తులు యాత్రికులకు భద్రత కల్పించండి..
డీఎస్పీకి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ వినతి..

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దేవాలయానికి వచ్చే భక్తులు యాత్రికులు భక్తులకు భద్రత కల్పించాలని ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ డిఎస్పి కంజంక్షన్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ఉదయం హిందూపురంలోని డిఎస్పీ కార్యాలయంలో దేవాలయ భద్రతపై పోలీసు అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రామా నందన్ పోలీసులు మాట్లాడుతూ శుక్రవారం శనివారం ఆదివారం దినాలలో పెద్ద ఎత్తున దేవాలయానికి ఇతర దేశస్తులే కాకుండా తమిళనాడు కేరళ కర్ణాటక వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు వస్తున్నారని. దేవాలయంలో భక్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అంతే కాకుండా పార్కింగ్ విభాగంలోనూ స్థల సమస్య ఉండడంతో వాహనాల మధ్య రాకపోకలు గంటల వ్యవధి జరుగుతుందన్నారు. కొద్ది రోజులుగా దర్శనానికి వచ్చే భక్తుల వద్ద దొంగతనాలు కూడా జరుగుతున్నట్టు మాకు సమాచారం ఉందన్నారు. ఏడాది కితమే టూరిస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన ఇంత వరకు కూడా అక్కడ విధుల్లో సిబ్బంది లేదన్నారు. వెంటనే భద్రత ఏర్పాటు చేయాలని కోరగా స్పందించిన డీఎస్పి వారం రోజుల్లోపు దేవాలయం జటాయు ఘాటు వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసి భద్రత కల్పిస్తామని తెలిపారు. అనంతరం డిఎస్పిని ఘనంగా సన్మానించారు.

గుంతలు పూడ్చేది ఎన్నడు?..
విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణంలో మార్కెట్ యార్డు నుంచి వైయస్సార్ విగ్రహం వరకు రోడ్లు గుంతలుగా మారడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులను పడటంతో పాటు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ సమస్యను డిసెంబర్‌లో గుంతలు పూడ్చేది ఎన్నడో? అన్న వార్తకు అధికారుల స్పందించారు. ఆర్అండ్‌బీ అధికారులు మాట్లాడుతూ కొన్ని నెలలుగా ధర్మవరం రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నది వాస్తవమేనని, నిధులు రాకపోవడంతో పనులు చేపట్ట లేదనప్పారు. రెండ్రోజులుగా నిధులు రావడంతో పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్ల పరిస్థితి మెరుగుపడటంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

జగన్ పాలనకు త్వరలో ముగింపు

విశాలాంధ్ర-ధర్మవరం: జగన్ పాలనకు రాష్ట్ర ప్రజలు త్వరలో ముగింపు పలుకుతారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, అధ్యక్షులు పరిసే సుధాకర్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు పట్టణ టిడిపి ప్రచార కమిటీ ఆధ్వర్యంలో 41 వార్డులోని గుట్ట కింద పల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చినా అభివృద్ధి జరగలేదన్నారు. మోసపూరిత ప్రకటనలతో రాష్ట్ర ప్రజలను, నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తెలిపారు. కనీసం రోడ్ల మరమ్మత్తులకు కూడా నోచుకోలేదన్నారు. అన్ని రకాల నిత్యావసర సరుకులను డీలర్ షాపుల్లో అందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు, రాళ్లపల్లి షరీఫ్, అశోక్, మాధవరెడ్డి, గోసాల శ్రీరాము లు, అంబటి సనత్, మారుతి స్వామి, బోయ రవిచంద్ర, కొత్తపేట ఆది, అత్తర్ రహీం భాష, రవీంద్ర పాల్గొన్నారు.

ఓటర్ జాబితా అవకతవకలకపై విచారణ జరపండి..

విశాలాంధ్ర-ధర్మవరం: ఓటర్ జాబి తాలో గల అవకతవకలపై విచారణ జరిపి అందరికీ ఓటు హక్కు వచ్చే విధంగా న్యాయం చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు డిస్ రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి దుస్సా కృష్ణ, రాప్తాటి రాము, బత్తలపల్లి మండల కన్వీనర్ వీర నారప్ప తెలిపారు. సోమవారం నూతన ఆర్డీవోగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట శివ రామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రకటించిన ఓటరు జాబితాపై ఎన్నో అవకతవకలు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపి త్వరితగతిన అందరికీ న్యాయం చేయాలని కోరారు. దొంగఓట్లు, డబల్ ఓట్లు ఉన్నవాటిపై యుద్ధప్రాతిపతకాన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నబీ రసూల్, వరాల రహీం, బోడగలగిరి, గంధమనేని నారాయణస్వామి, బొల్లినేని సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి..



విశాలాంధ్ర-అగళి : మడకశిర అసెంబ్లీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున అధిష్టానం ఎమ్మెల్యే తనకు టికెట్ కేటాయించాలని సోమవారం లింగనపల్లి పంచాయతీ హనుమనపల్లి గ్రామానికి చెందిన మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు భూత రాజు కోరారు. ఇప్పటికే మడకశిర, రోళ్ల, అమరాపురం మండలాలకు టీడీపీ తరుపున ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, ఈసారి అగళి మండలానికి అవకాశం కల్పించాలన్నారు. ప్రస్తుతం పార్టీలో సీనియర్ నాయకుడిగా, అగళి మండలం ఎస్సీసెల్ అధ్యక్షుడిగా గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేశానన్నారు. ఇంటర్మీ డియట్ స్థాయి నుంచే విద్యార్థి సంఘాలలో పని చేయడం వల్ల యువతతో మంచి అనుబంధం ఉందన్నారు.

బాధ్యతల స్వీకరణ

ధర్మవరం నూతన ఆర్డీవోగా వెంకటశివారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నూతన ఆర్డీవో గా ఎం.వెంకట శివారెడ్డి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉన్న రమేష్ రెడ్డి సీసీఎల్ఏ విజయవాడలో రిపోర్టు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ద్వారా ఉత్తర్వులతో వెళ్లడం జరిగింది. వీరి స్థానంలో గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా అధికారి ఎం.వెంకట శివారెడ్డి ధర్మవరం ఆర్డీవోగా బదిలీ అయ్యారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్లో ఏడు మండలాల ప్రజలందరికీ ఓటు హక్కును కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు.

నూతన ఎమ్మార్వోగా ఎస్ఏ రమేష్ ... ధర్మవరం తాహసీల్దారుగా కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో తహసీల్దారుగా నిర్వర్తిస్తున్న రమేషను ధర్మవరం తహసీల్దారుగా బదిలీ చేశారు.. గతంలో ఉన్న యుగేశ్వరిదేవి స్థానంలో రమేష్ వచ్చారు. అంతవరకు ఇంచార్జ్ తాసిల్దారుగా ఈశ్వరయ్య కొనసాగారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ మర్యాదపూర్వకంగా ఆర్డిఓ వెంకట శివారెడ్డిని కలిశామని, అందరి సహాయ సహకారాలతో పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. కార్యాలయ అధికారులు సిబ్బంది రమేష్ కు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

బత్తలపల్లి తహసిల్దార్ శివశంకర్ నాయక్

విశాలాంధ్ర- బత్తలపల్లి : బత్తలపల్లి తహసిల్దారుగా శివ శంకర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లా గూడూరు తహసిల్దార్‌గా పని చేస్తున్న ఆయన ప్రభుత్వం ఇక్కడికి బదిలీ చేసింది. ఆయనకు ఏ ఎస్ఓ డాక్టర్ కే ఎల్ ఎన్ శర్మ, సీఎస్డిటి శారదమ్మ, భూ సర్వే డీటీ అనిత, వీఆర్వోలు భరద్వాజ నాయుడు, భార్గవ్ సాయి, కుళ్లాయప్ప, ప్రతాప్ స్వాగతం పలికారు.

కొత్తచెరువు తాహసీల్దార్‌గా కళావతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు నూతన తాహసిల్దారుగా ఏ.కళావతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె ఎన్నికల బదిలీలో భాగంగా చిత్తూరు జిల్లా పెనుమూరు తాహసిల్దార్‌గా పనిచేస్తూబదిలీపై వచ్చారు.

ఓడీసీ ఎస్సైగా వంశీకృష్ణ..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ఓడిసి మండల ఎస్సైగా వంశీకృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముదిగుబ్బలో ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, కర్ణాటక మద్యం తదితర అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఏఎస్ఐ కిషోర్ రెడ్డి, జమేధార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుడిబండ తహశీల్దార్‌గా ప్రతాప్ రెడ్డి

విశాలాంధ్ర-గుడిబండ: మండల అభివృద్ధి అధికారిగా కడప కలెక్టర్ కార్యాలయం నుండి గుడిబండ తహశీల్దార్ గా ప్రతాప్ రెడ్డి నియమితు లయ్యారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని ఎన్నికల నిర్వహణకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు.

నల్లమాడ తహశీల్దార్‌గా నాగభూషణం

విశాలాంధ్ర-నల్లమాడ: మండల తహశీల్దార్ గా జి.నాగ భూషణం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు అన్నమయ్య కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఇంచార్జి తహశీల్దార్ గా కొనసాగుతున్న దేవేంద్ర నాయక్ మండలంలోనే డిప్యూటి తహశీల్దార్‌గా కొనసాగుతున్నట్లు చెప్పారు.

గోరంట్ల తహసీల్దార్‌గా అక్బల్ భాష

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండల నూతన తహసిల్దార్‌గా అక్బల్ బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రంగనాయకులు ఎన్నికల విధులలో భాగంగా చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు.

పుట్టపర్తి తహశీల్దారుగా వేణుగోపాల్ ..

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి తహశీల్దారుగా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం పుట్టపర్తి తాసిల్దార్ కార్యాలయంలో కర్నూలు జిల్లా గోనెగండ్ల లో పని చేస్తున్న ఆయన ఇక్కడికి బదిలీ కావడంతో సాయంకాలం నాలుగు గంటలకు బాధ్యతలు తీసుకున్నారు.

పెనుగొండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ డివిజన్లోని కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్ స్టేషను నూతన ఎస్సైగా రంగడు సోమవారం బాధ్యతలు చేపట్టారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సిబ్బంది సహకారంతో భద్రత చర్యలు చేపడతామని పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా అక్రమ ఇసుక రవాణా అక్రమ మద్యం రవాణా ఇటువంటిపై ప్రత్యేక దృష్టి రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శాంతిభద్రతలు నెలకొల్పడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

జాతీయస్థాయి యోగా పోటీల్లో గురుకుల విద్యార్థి ప్రతిభ ..

విశాలాంధ్ర-వరిగి: జాతీయ స్థాయి యోగ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ కోడిగె నహళ్లి విద్యార్థి పాల్గొని పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి వినీత్ స్టేట్ లెవెల్ యోగ కాంపిటీషన్ నెల్లూరులో జరిగిన పోటీల్లో ప్రథమ స్థానం దక్కించుకొని, నేషనల్ యోగ పోటీలలో మహారాష్ట్రలోని పూణేలో జనవరి 27వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగిన పోటీలలో పాల్గొని తృతీయ స్థానంలో పతకం సాధించాడని పేర్కొన్నారు. విద్యార్థికి ఆయుష్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన హెల్త్, వెల్ నెస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ చే నియమింపబడ్డ యోగా శిక్షకులు పూజారి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో శిక్షణ పొందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లావణ్య, యోగా శిక్షకులు శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రసాదించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు ఉన్న ప్రజలందరికీ వెలుగును ప్రసాదించడమే మా రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యమని కార్యదర్శి నాగభూషణ, మాజీ అధ్యక్షులు శివయ్య, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాంస్కృతిక మండలిలో ఈనెల 11 వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ధర్మవరం ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళరంగప్ప జ్ఞాపకార్థం వీరి కోడలు కుమారుడు మాధవి, మామిళ్ళ తులసి ప్రసాద్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారిని బెంగళూరుకు తీసుకొని వెళ్లి, శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఆధార్ కార్డు రేషన్ కార్డు లేదా గుర్తింపు ఓటర్ కార్డులలో రెండు జిరాక్సు మూడు ఫొటోలు, ఫోన్ నెంబరు చిరునామాతో రావాలని తెలిపారు. ఆరోగ్య శ్రీకార్డు అవసరం లేదని చెప్పారు.

ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం

విశాలాంధ్ర - హిందూపురం : సీపీఐ నాయకులు సోమవారం పట్టణంలో ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి పార్టీ కోసం విరాళాన్ని సేకరించారు. సీపీఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, హిందూపురంలో ప్రజలు నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని, హిందూపురం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం లేకపోవడం బాధాకరమని, వెంటనే ఈ రెండు సమస్యలను తీర్చాలని లేకపోతే పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామన్నారు. సోమవారం రూ.15276ల విరాళం సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మారుతీ రెడ్డి, లక్ష్మీనారాయణ, మురళి, సిపిఐ వార్డ్ మెంబర్ రామాంజినప్ప, నరసింహమూర్తి, నారాయణరెడ్డి, అలీమ్, సురేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 06,ఫిబ్రవరి 2024

జగన్ మోహన్ రెడ్డి మాకొద్దు

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రంలో వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఈ ప్రభుత్వంలో ప్రజల కష్టాలతో, విద్యావంతులకు ఉద్యోగాలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని పెనుకొండ పట్టణంలో తెదేపా కార్యాలయం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పాత్రికేయులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పై క్రింది వ్యాఖ్యలు చేశారుచివరి బడ్జెట్ వచ్చినా కనీస సాగునీటి ప్రాజెక్ట్ ల మైంటెనెన్సు అమలుకు నోచుకోని దద్దమ్మ రాయలసీమ లో నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు ,రైతాంగం కోసం సాగునీటి ప్రాజెక్ట్ లు , సబ్సిడీ లు ఇవ్వలేని రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి .గత ఎలక్షన్స్ ముందు ఎలక్షన్స్‌లో గెలవడం కోసం ఇష్టాను సారం హామీలు ఇచ్చి ఒక్క ఛాన్స్ అని ప్రజలను మోసం చేసాడని సవితమ్మ చెప్పారు .ఎలక్షన్స్ ముందు ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని ఎలక్షన్స్ లో గెలవగానే రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన జగన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమ అభివృద్ధి ఇలా ఏ హామీని నెరవేర్చకుండా ప్రజలను నిండా మోసం చేసిన ప్రజాద్రోహి ఈ జగన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో జగన్ ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఆమెతో పాటుగా తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ విడుదల చేయాలి

విశాలాంధ్ర - హిందూపురం : మండల తాహసిల్దార్ కార్యాలయం ముందు మెగా డీఎస్సీ విడుదల చేయాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలలో గురుకుల విద్యార్థి

విశాలాంధ్ర-పరిగి: జాతీయ స్థాయి యోగ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ కోడిగె నహల్లి విద్యార్థి పాల్గొని పతకం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థి వినీత్ స్టేట్ లెవెల్ యోగ కాంపిటీషన్ నెల్లూరులో జరిగిన పోటీలలో వ్ ప్రథమ స్థానం దక్కించుకొని, నేషనల్ యోగ పోటీలలో మహారాష్ట్ర లోని పూణేలో జనవరి 27వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగిన పోటీలలో పాల్గొని తృతీయ స్థానంలో పథకం సాధించాడని పేర్కొన్నారు. పథకం సాధించిన విద్యార్థికి ఆయుష్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన హెల్త్, వెల్ నెస్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ చే నియమింపబడ్డ యోగా శిక్షకులు పూజారి శ్రీనివాసు మూర్తి ఆధ్వర్యంలో శిక్షణ పొందడం జరిగిందన్నారు. పోటీలలో పాల్గొని పాఠశాలకు తిరిగి వచ్చిన తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ లావణ్య, యోగా శిక్షకులు శ్రీనివాసమూర్తి విద్యార్థి, విద్యార్థి తల్లిదండ్రులను అభినందించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధర్ బాబు, ఏటీపీ ప్రమీలమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు షబానా భాను, ఇతర సిబ్బంది ప్రశంసించడం జరిగింది.

ట్యాబ్ లను పంపిణీ చేసిన సర్పంచ్

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల పరిధిలోని మోరబాగల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 55 ట్యాబ్ లను సర్పంచ్ తిప్పేస్వామి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబులను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప,స్కూల్ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పులమతి విద్యార్థుల ఎంపిక

క్రీడాకారుల ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-లేపాక్షి: ఆడుదాం-ఆంధ్ర జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని వ్యాయమా ఉపాధ్యా యుడు రామాంజినేయులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించిన క్రీడాకారులను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశ్వత్తనారాయణ మాట్లాడుతు గత నెల రోజులుగా జరుగుతున్న ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలలో గ్రామవార్డు, సచివాలయ స్థాయి, నియోజకవర్గ, జిల్లా స్థాయి పోటీలలో వరుసగా విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. రాష్ట్ర స్థాయి వాలీబాత్ పోటీల్లో కూడా ప్రతిభ కనబరుస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లాబకాష్, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రభాకర్, నారాయణప్ప, కార్యదర్శి దుర్గయ్య, విఆర్ సుధాకర్రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆడుదాం-ఆంధ్ర జిల్లా స్థాయి కోకో పోటీల్లో లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విభాగంలో స్థానం సాధించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులను ప్రిన్సిపల్ మహబూబ్ బాషా ఫిజికల్ డైరెక్టర్ సురేష్ బాబు, అధ్యాపకులు, బోదనేతర సిబ్బంది అభినందించారు..

వచ్చే ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి



విశాలాంధ్ర- రాప్తాడు: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి శ్రేణులు సైనికుల పని చేయాలని హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య క్లస్టర్ మండల ఇన్చార్జ్ శివకుమార్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు రామగిరి మండలం గంతిమర్రి, కుంటిమద్ది పంచాయతీల్లో సోమవారం క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు, సాధికార సారథులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ జాబితా నుంచి పోలింగ్ వరకు ముందుండి పోలింగ్ సమయం లో కూడా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, మాజీ ఎంపీపీ పరంధమయాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, నియోజకవర్గ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి సుకన్య, మాజీ కన్వీనర్ సుబ్బరాయుడు కుంటిమద్ది, గంతి మర్రి పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ ఈశ్వరయ్య, అక్కలప్ప ఇంచార్జ్ నాయకులు బాలరాజు, మాధవరెడ్డి, నారాయణస్వామి, కొండారెడ్డి, వడ్డీ వెంకటేష్, చెంద్రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా కుందనం గౌతమి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల పరిధిలోని తరిమెల గ్రామానికి చెందిన కుందనం గౌతమి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రకటనలో మేనిఫెస్టో రిలీజ్ చేశారు. డబ్బు ఇవ్వలేను మద్యం పంచలేను బిర్యాని ప్యాకెట్లు ఇచ్చి ప్రజల్ని మోసం చేయలేను, నియోజవర్గ అభివృద్ధి మాత్రమే చేస్తాను, ప్రజాధనం వృధా కాకుండా కాపాడుకుందాం నిరుపేద కుటుంబాలకు రక్షణ కల్పించుకుందాం మన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టో విడుదల చేశారు.ప్రతి పంచాయతీకి ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ఉచితంగా నిర్మిస్తామని, ప్రతి గ్రామంలో ఎస్సీ కాలనీలలో అంబేద్కర్ గ్రంథాలయం. బీసీ కాలనీలకు మహాత్మ జ్యోతిరావు పూలే గ్రంథాలయం నిర్మిస్తామని,నిరుద్యోగ యువతి యువకులకు మన నియోజవర్గంలోనే ఉపాధి కల్పిస్తామని,ప్రతి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపైన నియోజవర్గ వ్యాప్తంగా ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామని, రెవెన్యూ సమస్యలపై తాసిల్దార్ తో 28 రోజులు ప్రతి పంచాయతీని సందర్శించి స్థానిక సమస్యలు ఆ పంచాయతీలోనే పరిష్కారం చేయిస్తామని, నియోజకవర్గానికి వచ్చే ఉద్యోగాలను ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా అర్హతను బట్టి ఉద్యోగాలు ఇస్తామని, నిరుపేద కుటుంబాల భూములను కబ్జాకి గురికాకుండా రక్షిస్తామని, ఉచితంగా అన్ని వర్గాల వారికి వివాహాలకు మండలానికి ఒకటి చొప్పున కళ్యాణమండపం నిర్మిస్తామని, వెనుకబడిన ఓసిలని గుర్తించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,నియోజవర్గంలో చదువుకున్న యువతీ యువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు నిర్మిస్తా మని, ఏపార్టీ అధికారంలో ఉన్న మన నియోజకవర్గ వాటాతో నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తామని నియోజవర్గ ప్రజలు ఒక్కసారి ఆలోచించండి అభివృద్ధిని గెలిపించుకుందాం మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కుందనం గౌతమి కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టురు గ్రామం నందు సోమవారం జనాల రామచంద్ర అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకొని గ్రామ మాజీ సర్పంచ్ సూర్యనారాయణ వారి కుటుంబము ఆర్థిక ఇబ్బందులను గమనించి అంత్యక్రియల ఖర్చులకోసం మృతుని భార్యకు తన వంతు సహాయంగా 5000 రూపాయలను సహాయం అందించారు.

మీడియాపై దురుసు ప్రవర్తనకు ఉన్నతాధికారులకు వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మీడియా పై రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ గన్ మ్యాన్లు అనుచితంగా ప్రవర్తించినందుకు మీడియా సోదరులు సోమవారం సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ కు, డిఎస్పి బాజీ జాన్ సైదా లకు మంత్రి ఉషశ్రీ గన్మెన్ పై ఫిర్యాదు శనివారము సోమందేపల్లి చాలకూరు గ్రామంలో మీడియాపై దురుసు ప్రవర్తన చేసిన గన్ మాన్ పై చర్యలు తీసుకోవాలని మీడియా సంఘాలు డిమాండ్ ఇలాంటివి పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు తెలిపారు.

కనేకల్లు తాహసిల్దార్ గా ఇందిరా రాణి

విశాలాంధ్ర - కనేకల్లు : కనేకల్లు తాహసిల్దార్ గా ఇందిరా రాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ రాజంపేట తాహసిల్దార్ గా పనిచేసి సాధారణ ఎన్నికల్లో భాగంగా కనేకల్లుకు విచ్చేసిన తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా వాళ్లకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

నక్కలపల్లి గంగమ్మ జాతరలో పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఈరోజు ముదిగుబ్బ మండలం నక్కలపల్లి గ్రామంలో జరిగిన గంగమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి,గంగమ్మ జాతరలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి పరిటాల శ్రీరామ్, ఆయన వెంట మండల నాయకులు కర్ణం ప్రభాకర్, రమేష్ బాబు,తుమ్మల మనోహర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి 9 వరకు మసూద్ స్వామి ఉరుసు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలో వెలసిన మహిమాన్వితుడు, హిందూ ముస్లింల ఆరాధ్య దైవం మసూద్ స్వామి ఉరుసు మహోత్సవం ఫిబ్రవరి 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు మూడు రోజులపాటు హిందూ ముస్లింల ఐక్యతతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని దర్గా ముత్త వల్లి అబ్దుల్ రవూఫ్ మీ డియా సమావేశంలో పేర్కొన్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో హిందూ ముస్లింల శుభకార్యాలు జరిగే ముందు మసూద్ స్వామి దర్గాకు వెళ్లి మొక్కుబడి తీర్చుకుంటారని, ఈయన కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్వితుడని, మసూద్ స్వామి దర్గాకుతిరిగితే దీర్ఘకాలిక రోగాలు నయం అవుతాయని, అనంతపురం జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి మొక్కుబడులు తీర్చుకుంటున్నారని ప్రతి గురువారం, భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారన్నారు, ఫిబ్రవరి 7వ తేదీ రాత్రికి గంధం 8వ తారీకు ఉరుసు మహోత్సవం ఇరుసు పందెములు అదే రాత్రికి గొప్ప ఖవ్వాలి పోటీలు 9వ తేదీ అన్నదాన కార్యక్రమం రాత్రికి తెలుగు హిందీ పాటల ఆర్కెస్ట్రా కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో భక్తాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,

ట్రాన్స్ఫారం తొలగించాలని వినతి

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్తచెరువులోని వద్ద ఉన్న ఉర్దూ పాఠశాలలో ట్రాన్స్ఫరమును తొలగించాలని డీఈవో మీనాక్షికి, సోమవారం మానవ హక్కుల సంఘం నాయకుడు పాపన్న ,వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుతున్నారని ట్రాన్స్ఫరం చేతికందే ఎత్తులోనే ఏర్పాటు చేశారని ప్రమాదాలు జరుగుతాయని తక్షణమే వాటిని తొలగించడానికి సంబంధిత శాఖ అధికారులుచర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వాలని ఆమెను కోరారు పలుమార్లు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదన్నారు తక్షణమే వాటిని తొలగించాలని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఇంటి పట్టాల కోసం తహసిల్దార్‌కు వినతి



విశాలాంధ్ర-ఎన్ పి కుంట : మండలంలోని వంకమద్ది, నంబులపూలకుంట గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులు సోమవారం స్పందన కార్యక్రమంలో ఇంటి పట్టాల కోసం తహసిల్దార్ నరేంద్ర కుమార్ కు ఇంటి పట్టాల కొరకు లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. వంకమద్ది క్రాస్ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలందరికీ పట్టాలివ్వాలని లబ్ధిదారులు రామచంద్ర, రెడ్డప్ప,చంద్ర,గంగయ్య,గంగయ్య ఆటోకృష్ణ,బాబు,రమణలు వినతిపత్రంలో పేర్కొన్నారు. తమకు గ్రామంలో ఎక్కడ నివాస స్థలాలు లేవని, మండల అధికారులు తమకు న్యాయం చేయాలని లబ్ధిదారులు వివరించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: కస్తూర్బా గాంధీ, అంబేద్కర్ గురుకుల పాఠశాలలను ఉరవకొండ ఎంపీపీ నరసింహులు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు పట్టికను, వంటశాల బాత్రూం, టాయిలెట్స్ గదులను పరిశీలించారు.అనంతరం రెండు పాఠశాలల్లో కూడా భోజనం యొక్క నాణ్యతను ఆయన పరిశీలించారు. భోజనం యొక్క నాణ్యత లోపించిందని ఎంపీపీ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం మెనూనిబంధనలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఇందులో ఎలాంటి రాజీ పడకూడదని ఆయన పాఠశాలల ప్రిన్సిపల్ లకు సూచించారు. అనంతరం విద్యార్థులతో సమస్యలను అడిగి ఆయన తెలుసుకున్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెద్ద ఎత్తున విద్య అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆశయాలు కనుగుణంగా ఉపాధ్యాయులు పనిచేయాలని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కష్టాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు వారి ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.విద్యార్థులు కూడా క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: బొమ్మనహాల్ మండలంలోని దర్గాహొన్నూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన కబడ్డీ క్రీడాకారులకు ఈ ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో,లాలిగకంపెని ఆర్థిక సాయంతో క్రీడా దుస్తులను వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రవిప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపినవరాల మేరకు పాఠశాలలో 22 మంది కబడి క్రీడాకారులు ఉన్నారని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆర్డీటి సంస్థ రూ.12వేలు వ్యయం తో దుస్తులు వితరణ చేసినట్లు తెలిపారు. క్రీడా దుస్తులను వితరణ చేయడంతో వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

తహసిల్దార్ గా మహమ్మద్ రఫీ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండల నూతన తహసిల్దారు గా మహమ్మద్ రఫీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రెవిన్యూ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం తహసిల్దార్ మహమ్మద్ రఫీని వైఎస్ఆర్సిపి మండల మైనార్టీ అధ్యక్షుడు రిటైర్డ్ ఎంపీహెచ్ఈఓ హాజీ పట్టా కాజాపీర, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్, ఎమ్మార్పీఎస్ నాయకులు సుకుమార్, అంతర్జాతీయ సేవా భారత్ అవార్డు గ్రహీత జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎంపీ మల్లికార్జున తదితరులు కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, వీఆర్వో నూర్ మహమ్మద్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఓకు వీడ్కోలు పలికిన ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల ఎంపిడిఓ కార్యాలయంలో సుదీర్ఘ కాలంగ మండలంలో ప్రజలకు విధులు నిర్వహించి అందరి సుపరిచితులు బదిలీపై వెళుతున్న మండల ఎంపిడిఒ భాస్కర్ బాబుకి మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు శాలువ కప్పి పూల మాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ భాస్కర్ బాబు ఎక్కడ ఉన్న మన అందరి గుండెల్లో స్థిర స్థాయిగ నిలిచిపోయారని, ఆయన కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యలను ఒపిగా విని పరిష్కారం దిశగా మార్గాలు చూపించే వారు అని కొనియాడారు. ఆయన ఎక్కడ ఉన్నా ఆయు ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నామని తెలిపారు. మండల కేంద్రంలో మండలానికి నూతనంగా ఎంపిడిఓ గా భాధ్యతలు చేపట్టిన రఘునాథ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన మండల వైసిపి కుటుంబ సభ్యులు ప్రతీ ఒక్కరు ఆత్మీయంగా పరిచయం చేసుకొని మండలంలో విధులు సక్రమంగా నిర్వహిస్తూ మెరుగైన పరిపాలనా అందిస్తారు అని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతకు ముందు శాలువ కప్పి పూల మాలతో మండల వైసిపి కుటుంబ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నూరస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మురిడి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ ధర్మ కర్త పద్మనాభ రెడ్డి, వైస్ ఎంపిపి బళ్లారి లింగప్ప, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, రుద్రేష్, వన్నూరస్వామి, కల్యం నాగరాజు, పరమేష్, కాదలురు హోనుమంత రెడ్డి,శివరామ రెడ్డి, మలికెత్తి మల్లికార్జున, గంగన్న,భొమ్మన్న, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, శివలింగ, సుజి మహేష్, ఎర్రిస్వామి,గోవింద, తిప్పేస్వామి, వైసిపి నాయకులు మైనార్టీ నాయకులు రహంతుల్ల,గొల్ల సురేష్, నల్ల బండ్ల వంద్రప్ప, ఈశ్వర రెడ్డి, సింగాడి మంజు, నాగయ్య, వెంకటేశ్ రెడ్డి, హెచ్.కె.హను మంతరెడ్డి, రామన్న,భీమ రెడ్డి, ఖాసింపుర,తదితరులు పాల్గొన్నారు.

7వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-శింగనమల: ఫిబ్రవరి 8వ తేదీన ఆల్ ఇండియా ప్రజా సేన హక్కుల పోరాట సమితి 7 వ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఆధ్వర్యంలో విడుదల చేశారు,ఫిబ్రవరి 8న జరిగే ఏడవ వార్షికోత్సవం వేడుకల కార్యక్రమానికి విచ్చేయుచున్న వారందరికీ ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ భోజన సదుపాయం కలిపిస్తామని తెలిపారు.అదేవిధంగా ప్రజాహక్కుల పోరాట సమితి వార్షికోత్సవానికి ప్రతిఒక్కరు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

దగా డిస్సీతో నిరుద్యోగుల్ని మోసం చేస్తున్న జగన్

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బండి పరశురామ్

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి దగా డీస్సీల పేరుతో రాష్ట్రంలో నిరోద్యోగుల్ని మోసం చేస్తున్నారని, జగన్ ఎన్నిక ల ముందు వేస్తున్న డ్రామాలు ఆపాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిబండి పరశురామ్ విమర్శించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి యేటా మెగా డి ఎస్ సి విడుదల చేస్తామని చెప్పిన జగన్ ఈ నాలుగేళ్లు నిరుదొగుల్ని మోసం చేసారన్నారు. ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని డీఎస్సీ పేరుతో మరో మోసానికి తెరలేపారని పరశురామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 21వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉంటే 6100తో 'మమ' అనిపించారని, ఇది నిరుద్యోగులని మోసం చేయడం కదా? అని ప్రశ్నించారు.2019 ఎన్నికల సమయంలో ప్రతి ఏటా మెగా డీఎస్సీ జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని మాట ఇచ్చిన జగన్, అధికారం లోకి వచ్చిన తర్వాత పూర్తిగా మాట తప్పారని పేర్కొన్నారు.2024 ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ఎంపిపి పవిత్ర, జెడ్పీటీసీ హసీనా భాను సమక్షంలో మరియు మండల ఎంపిడిఓ రఘునాథ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అభివృది వివిధ పనులపై చర్చించారు. ఆయా శాఖల ప్రగతిని అధికారులు వివరించారు. తహసీల్దార్ తహశీల్దార్ ఈశ్వర రెడ్డి, మండల ప్రత్యేక అధికారి బల రామ్, వ్యవసాయ అధికారి, ఇంజినీర్ హరికృష్ణ నాయక్, ఐసీడీఎస్ అధికారి, మండల పిహెచ్సి డాక్టర్లుతో పాటు కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం.వన్నూరస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, వైస్ ఎంపిపి బళ్లారి లింగప్ప, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, రుద్రేష్, లక్ష్మి, కల్యం పుష్పవతి, పరమేష్, కాదలురు హోనుమంత రెడ్డి, శివరామ రెడ్డి, మలికెత్తి పార్వతి, గంగమ్మ, నాగలాపురం హోనుమంత రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శివలింగ, కల్యం అనిత, సుజి మహేష్, రుద్రమ్మ, గోవింద, తిప్పేస్వావి పాల్గొన్నారు.